మృతుడి కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట్, జూలై 28: మండలంలోని పొల్కెపహాడ్‌కు చెందిన జనుంపల్లి గోపాల్‌రెడ్డి(83) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆల పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, జూలై 28: మండలంలోని నాటవెల్లి మాజీ సర్పంచ్ ఎద్దుల నగేశ్ తల్లి లక్ష్మీదేవమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, బీఆర్ఎస్ నేతలు విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, ప్రశాంత్, శ్రీను, పద్మానెహ్రూ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

గద్వాల, జూలై 28: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు చంటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన పింఛన్ వెంటనే విడుదల చేయాలని, అర్హులైన దివ్యాంగులకు జీవనాధారం కోసం రుణాలు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షుడు జయంతుడు తదితరులు ఉన్నారు.

ఎల్ వోసీ అందజేత..

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేటిదొడ్డి మండలం పాగుంటకు చెందిన ఆనంద్‌కుమార్ మెరుగైన చికిత్స కోసం మంజూరైన రూ.75 వేల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, నాయకులు చక్రపాణిరెడ్డి, కురుమన్న, సుదర్శన్, మొహియుద్దీన్ పాల్గొన్నారు.

వనపర్తి ఎస్సీకి సన్మానం

ఎస్సీని సన్మానిస్తున్న క్రికెట్ కోచ్ శ్రీరాంబాబు

వనపర్తి టౌన్, జూలై 28: ఇటీవల ఎస్సీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో అభి స్పోర్ట్స్ క్రికెట్ కోచ్ శ్రీరాంబాబు క్రీడాకారులతో కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో శిక్షణ పొందుతున్న క్రికెట్ క్రీడాకారులతో ఎస్సీ కాసేపు మాట్లాడి క్రీడా విశేషాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడడం చాలా సంతోషంగా ఉందని కోచ్ శ్రీరాంబాబు తెలిపారు. అదేవిధంగా ఎస్సీని కలవడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. సన్మానించిన వారిలో క్రీడాకారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MQHD NAJEEB PASHA**, S/o: **AHMED MOHIUDDIN**, R/o: 1-8-16/3A, Khaleel Chowk, T.D Gutta, Mahabub Nagar - 509001, Changed My Name as **MOHAMMED NAJEEB PASHA.**

NT- MBNR

CHANGE OF NAME

★ I, **ROOPADEVI** W/o **NARAYANDAS SUPARNASA HARI KRISHNA**, R/o : 14-3-82/A/1, New Balaji Nagar, Mahabub Nagar - 509001, Changed My Name as **NARAYANDAS ROOPADEVI.**

NT- MBNR

డాక్యుమెంట్ పోయినది

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్ నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరికైన దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పొంచి ఉన్న ప్రమాదం

- గుంతలమయంగా బీటీ రోడ్లు
- ప్రమాదాలబారిన వాహనదారులు

మల్దకల్ –గద్వాల రూట్‌లో బీటీరోడ్డు దుస్థితి

మల్దకల్, జూలై 28: కొన్నేండ్లుగా గుంతల రోడ్లతో వాహనాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. గుంతల రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలకేంద్రం నుంచి ఇటు అయిజ, అటు గద్వాల జిల్లా కేంద్రం ఆర్‌అండ్‌బీ రోడ్డుతోపాటు మండలం నుంచి మద్దెలబండ, సద్దలోనిపల్లి నుంచి అడవిరావుల చెర్వు, మల్దకల్ నుంచి ఎల్కూర్, మల్లెందొడ్డి నుంచి చిప్పదొడ్డి వరకు, తాటికుంట స్టేజీ నుంచి తాటికుంట వరకు మొత్తం బీటీ రోడ్లు గుంతలమయంగా మారాయి. ఈ రోడ్ల వెంట ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో ఈగుంతల్లో నీరు ఉండడంతో గుంతలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఎంతో మంది ప్రజాప్రతినిధులు మారినా.. రోడ్ల దుస్థితి మారడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవచూపి బీటీ రోడ్లపై గుంతలను పూడ్చి బీటీ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

సిద్ధాంతి దంపతులకు సన్మానం

వనపర్తి టౌన్, జూలై 28: జిల్లా కేంద్రానికి చెందిన పుష్పగిరి పీఠ మహాసంస్థాన జ్యోతిష్య విధ్వంసులు బ్రహ్మశ్రీ ఓరుగంటి మనోహర్‌శర్మ దంపతులను ఆదివారం యాద్రాదిలో లక్ష్మీనృసింహాస్వామి వేద విద్యాలయంలో ఘనంగా సన్మానించారు. వేద విద్యాలయంలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించిన తెలంగాణ విదత్సభ అష్టమవార్షిక విద్వత్ సమ్మేళనంలో రాబోయే విశ్వవసు నామ సంవత్సర (2025–26) పండుగలు నిర్ణయించారు. 45ఏండ్ల నుంచి పంచాంగ గణనం చేస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లా కే కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి, ముహూర్త విషయాలు, ఇతర కార్యక్రమాల్లో సేవలందించినందుకు సన్మానం దక్కిందని మనోహర్‌శర్మ తెలిపారు. కార్యక్రమంలో వేద విద్యాలయ నిర్వాహకులు, పండితులు తదితరులు ఉన్నారు.

పాన్‌గల్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా చంద్రశేఖర్

పాన్‌గల్, జూలై 28: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్‌గా చంద్రశేఖర్ ఆదివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పీహెచ్‌సీ డాక్టర్ పనిచేసి ఇక్కడికి సాధారణ బదిలీపై వచ్చారు. గతంలో ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్‌గా హరినాథ్‌రెడ్డి వ్యవహరించారు.

భక్తిశ్రద్ధలతో ఉర్సేషరీఫ్

ఆత్మకూరు, జూలై 28: పట్టణంలోని హజ్రత్ సయ్యద్‌షా సాహెబ్, హజ్రత్ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ ఉర్సేషరీఫ్ శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గంధోత్సవం ముగిసిన అనంతరం తెల్లవారుజాము నుంచి ఖతేఖురాన్ ఫాతెహా, ఖవ్వాలి కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల నడుమ నిర్వాహకులు ఫాతెహాలు సమర్పించారు. మధ్యాహ్నం మసీదు ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎక్బాల్ బిన్ సయ్యద్, ఖమర్ బిన్ సయ్యద్, మక్బుల్ బిన్ సయ్యద్, ఫిరోజ్ బిన్ సయ్యద్, అబూద్ బిన్ సయ్యద్, జునేద్ బిన్ సయ్యద్, ఫయాజ్, జాఫర్, గౌస్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

కొత్తకోట, జూలై 28: మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రశాంత్ ఇటీవల నియమితులయ్యారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ యువకులు శాలువా, పూలమాలతో ప్రశాంత్‌ను ఘనంగా సన్మానించారు. కాలనీలో ఉండే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలను పార్టీలకతీతంగా అందరికీ అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కిరణ్, అమర్, కల్యాణ్, అభి, శ్రావణ్, కిట్టు, రాకేశ్, అభిలాశ్ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నేతలు

అయిజ, జూలై 28 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు వీక్షించారు. ఆదివారం పీఎం నరేంద్ర మోదీ 112వ మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహించగా, పట్టణంలోని భరత్‌నగర్‌లో కాలనీ ప్రజలతో కలిసి జిల్లా అధ్యక్షుడు వీక్షించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలకృష్ణ, భీంసేన్‌రావు, వెంకటేశ్, లక్ష్మణాచారి, విక్రమ్, వీర రాఘవరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి నివాళి

గద్వాల రూరల్, జూలై 28: మండలంలోని శెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆశన్న ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గద్వాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే చేయి విరిగిన శైలేందర్‌రెడ్డిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, హనుమంతురెడ్డి తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

మల్దకల్, జూలై 28: మండలంలోని నాగర్‌దొడ్డికి చెందిన మంజుల (16) కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. హెడ్‌కానిస్టేబుల్ గోపాల్‌నాయక్ కథనం ప్రకారం.. ఈనెల 22న మంజుల కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి గద్వాల దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. తల్లి మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

వడ్డేపల్లి, జూలై 28 : శాంతినగర్‌కు చెందిన ఉప్పల జోగేంద్ర ప్రసాద్ కుమారుడు కృష్ణప్రసాద్ మండలంలోని బుడమోర్సు గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను ఆదివారం విరాళంగా అందజేశాడు. విదేశాల్లో ఉంటూ కూడా సొంత గ్రామానికి సాయం అందించిన దాతకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగశిరోమణి, వెంకట్రామన్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బాల సంస్కారాల కేంద్రం నిర్వాహకులకు శిక్షణ

ఖిల్లాఘణపురం, జూలై 28: మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాల సంస్కారాల కేంద్రాల నిర్వాహకులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాచాల జనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతి, దేశభక్తి, దైవభక్తి పద్యాలు, నీతి కథలు చిన్నారులకు చెప్పి సత్పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మానాజీపేట, పర్వతాపూర్‌కు చెందిన 8మంది ఆచార్యులు, శిక్షకులు రాజేశ్వరి, రామేశ్వరి, పుష్పమ్మ పాల్గొన్నారు.

వచ్చేది మనమే.. ఆరు గ్యారెంటీల ప్రభుత్వం ఆగమే..

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు

కేటీదొడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న బాసు హన్మంతు నాయుడు

కేటీదొడ్డి, జూలై 28: వచ్చేది మన ప్రభుత్వమే., ఆరు గ్యారెంటీల ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో ఆగమవుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు పేర్కొన్నారు. ఆదివారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా చింతలకుంట, సోంపురం, మల్లాపురంలో బీఆర్ఎస్ కార్యకర్తలను కలిసి ప్రభుత్వం లేదని అధైర్యపడొద్దని.. ధైర్యంగా ఉండాలని సూచించారు. జోగుళాంబ గద్వాల జిల్లా, గద్వాల నియోజకవర్గంలో కేటీదొడ్డి మండలం అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం కేసీఆర్ వల్లనే అని మనందరం గుర్తించుకోవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సొంత లాభానికే కాంగ్రెస్‌కు పోయినంత మాత్రాన ఒరిగేదేమీలేదన్నారు. ఆరు గ్యారెంటీల్లో అర్ధ రూపాయి కూడా పేదలకు అందదు అనేది వాస్తవమని, మనందరం బీఆర్ఎస్‌కు అండగా ఉందామని.. మనకు కేసీఆర్, కేటీఆర్, టీఎన్ఆర్ అండగా ఉంటారని పేర్కొన్నారు. మళ్లీ మన రైతు ప్రభుత్వానికి మంచిరోజులు రావడం ఖాయమన్నారు. ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటా, అధైర్య పడొద్దని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నూర్‌పాషా, రాజునాయుడు, బాసు గోపాల్, వీరేశ్, కిష్టప్ప, ధనుంజయ్, ఎల్లయ్య గౌడ్, రఘు రెడ్డి, తాయప్ప, ఈరన్న, గోవిందు, సురేందర్, మహబూబ్, ఆంజనేయులు, తిక్కన్న, భీమయ్య, రవి, మల్దకల్, నర్సింహులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా 'మన గుడి-మన బాధ్యత'

ఆలయాన్ని శుభ్రం చేసిన అనంతరం భక్తులు

పెబ్బేరు, జూలై 28: పట్టణంలో వినూత్నంగా చేపట్టిన మన గుడి–మన బాధ్యత కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. ప్రతి వారం ఒక ఆలయాన్ని శుభ్రం చేయాలనే సంకల్పంతో 'హిందూ జాగృతం' పేరు మీద కార్యక్రమం చేపట్టారు. రెండు వారాల్లో వేణుగోపాలస్వామి, హనుమాన్ గుళ్లను శుభ్రం చేయగా ఈ ఆదివారం జూరాల క్యాంపు పక్కనున్న చౌడేశ్వరీ ఆలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు, విగ్రహాలు, గర్భగుడిని సైతం సంప్రోక్షణ చేశారు. వందమంది సభ్యుల బృందం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు పనులు కొనసాగించారు. పెబ్బేరులో చేపట్టిన ఈ వైవిధ్య కార్యక్రమం ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

కొత్తకోట, జూలై 28: రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అడ్వయిజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ కోరారు. ఆదివారం భవన నిర్మాణ తాపీ కార్మిక మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిక్సన్ పాల్గొని మాట్లాడుతూ.. 1998 చట్ట ప్రకారం నిధులను అధికారులు సమర్థవంతంగా వసూలు చేయాలని, నిర్మాణ రంగ కార్మికులకు కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే ఇప్పటి వరకు ఇస్తున్న రూ.6లక్షలను 10లక్షలకు పెంచాలని, సహజ మరణానికి రూ.6లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలు, ప్రసూతి, వివాహ కానుకలు ఇచ్చే సాయం రూ.30వేల నుంచి లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటయ్య, శ్రీను, ఆశన్న, కురుమూర్తి, రాములు, నారాయణ, కృష్ణయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

కార్మికుల సమస్యలపై మాట్లాడుతున్న మండ్ల రాజు

మదనాపురం, జూలై 28: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అజ్జకొల్లు పంచాయతీ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని, ఇండ్లు లేనివారికి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, కార్మికులు చిన్న నాగన్న, సహదేవుడు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

వనపర్తి టౌన్, జూలై 28: జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థిని శివస్వాత్విక ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించింది. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన శివస్వాత్విక 9.8 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీ బాసరాలో సీటు సాధించడంతో ఉపాధ్యాయురాలు చెన్నపద్మమ్మ మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లింది. పేద విద్యార్థిని అయిన శివస్వాత్విక ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న రావుల ఆదివారం విద్యార్థిని ఇంటికి చేరుకొని శాలువాతో సన్మానించి రూ.10వేల ఆర్థిక సాయాన్ని కౌన్సిలర్ నందిమల్ల శారద చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ.. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడు అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని, లక్ష్యానికి అనుగుణంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నందిమల్ల అశోక్, యాదయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

అచ్చెమ్మకు ..

వడ్డేపల్లి, జూలై 28 : మున్సిపాలిటీలో అనాథగా జీవిస్తున్న అచ్చెమ్మకు శాంతినగర్ సేవా సమితివారు ఆర్థిక సాయం అందజేశారు. అచ్చెమ్మకు కొన్నేండ్లుగా సహాయ సహకారాలు అందజేస్తున్న సేవాసమితి సభ్యులు, దాతలు వేణు మొబైల్స్, గాయత్రీ శ్రీను, గౌసియా, శ్రీను, మార్కెట్ మోహిన్, దేవేందర్‌రెడ్డి సహకారంతో ఆదివారం అచ్చెమ్మకు రూ. 2,200నగదుతోపాటు రూ.1800 విలువజేసే నిత్యావసర సరుకులను అందజేశారు. ఆమెకు మతిస్థిమితం సరిగా లేదని అందుకని ఆమెకు ప్రతినెలా ఆర్థిక సాయం అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో షేక్ అప్సాం షరీఫ్, హన్మిరెడ్డి, వెంకటేశ్, దొండె రమేశ్, రాజు, శివుడు, మాలిక్, ఆటో ఖలీల్ పాల్గొన్నారు.

జోగుళాంబ సన్నిధిలో ప్రముఖులు

అలంపూర్,జూలై 28 : ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్‌క్షేత్రంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ వెంకటేశ్వరరావు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

వైద్య శిబిరం విజయవంతం

రాజోళి, జూలై 28 : మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయినట్లు వైద్యులు తెలిపారు. హైపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో హైపటైటిస్, బీ, సీ వైరస్ పరీక్షల కోసం కర్నూల్ ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత శిబిరం నిర్వహించినట్లు వైద్య బృందం, గ్రామ రైతు కమిటీ వారు తెలిపారు. గ్రామంలో 2000 ర్యాపిడ్ కిట్లను అందుబాటులో ఉంచినట్లు వైద్యులు తెలిపారు. ఆదివారం 240మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు డాక్టర్లు పేర్కొన్నారు. రాజోళి పీహెచ్‌సీ వైద్యులు వారికి సహకరిస్తూ గ్రామంలో అవగాహన కల్పించారు.

స్కూల్ స్థలదాతలకు నివాళి

ధరూరు, జూలై 28: మండల కేంద్రంలోని విద్యాభివృద్ధికి కృషి చేసిన కీర్తి శేషులు డీఆర్ వీరప్ప, డీఆర్ బసవరాజ్ విగ్రహాలకు వారి మనుమడు డీఆర్ శ్రీహర్ష పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థలాన్ని ఇచ్చి విద్యాభివృద్ధికి వారు కృషి చేశారు. వారి స్మారకార్థం ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వారితోపాటు గ్రామ యువకులు శ్రీనివాస్, లాజర్, టౌలర్ చిన్న, సురేశ్, జునైద్, సుధాకర్, తిమ్మప్ప, సంకటి దేవన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

మల్దకల్, జూలై 28: జిల్లా కేంద్రంలో కేఎస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మండల నాయకుడు పటేల్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

శుభకార్యాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

వనపర్తి టౌన్, జూలై 28: శ్రావణమాసం పురస్కరించుకొని నిర్వహించే శుభకార్యాల కోసం ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. వివాహాలు, ఇతర శుభకార్యాలకు అతితక్కువ ఖర్చుతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. శుభకార్యాలకు బస్సులు అద్దెకు కావాలనుకునే వారు 99592 26289, 7382829379, 7995701851 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల, జూలై 28: జిల్లాలో కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కల్తీ కల్లు మాఫియా ఆగడాలు రోజురోజుకు శృతి మించుతున్నాయని, ప్రమాదకరమైన మత్తు పదార్థాలకు ప్రజలను బానిసలు చేసి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా కల్తీ కల్లు విక్రయాలు జోరుగా జరుగుతున్నాయన్నారు. రాజకీయ నాయకుల అండదండలతో కల్తీ కల్లు తయారు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో యాంటీ నార్కొటిక్ డ్రగ్స్ బ్యూరో అధికారులు దాడులు చేసి దుకాణాలు సీజ్ చేసినా కల్తీ కల్లు తయారిని మానుకోవడం లేదన్నారు. అధికారులు సమగ్రమైన విచారణ జరిపి కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు నర్సింహ, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

పాన్‌గల్, జూలై 28: జిల్లాలో పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో మండల స్థాయి గిరిజనులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1500 ఎకరాల్లో పోడు భూములను గ